ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో 15 -20 రైస్‌మిల్లులుండేవి. సమైక్య పాలకుల దౌర్జన్యం, దోపిడీ క్రమంగా పెరిగినకొద్దీ.. ఒక్కో రైస్‌మిల్లు మాయమవుతూ వచ్చింది. నేను సిద్దిపేట ఎమ్మెల్యేగా గెలిచేనాటికి రైస్‌మిల్లులన్నీ పోయినయ్. అప్పర్ మానేరు ప్రాజెక్ట్ అడుగంటింది. ఆ ప్రాజెక్ట్‌లోనే తెలంగాణ ఉద్యమ సభను జరిపిన పరిస్థితులు కండ్ల ముందు కదలాడుతున్నయ్. ఆ నాడు ప్రాణం పోయినా తెలంగాణను సాధించాలనే పట్టుదలతో పోరాడినం. వచ్చిన రాష్ట్రం సజీవ జలధారలతో కలగన్నట్లుగానే అప్పర్‌మానేరు ఎండాకాలంలో మత్తడి దుంకుతుంటే అద్భుతమైన ఆత్మసంతృప్తి కలిగింది. - సీఎం కేసీఆర్

అడుగంటిన అప్పర్ మానేరులో ఆనాడు సభ పెట్టుకున్నం

నమస్తే

II బుధవారం WEDNESDAY 18.10.2023 కరీంనగర్ KARIMNAGAR పేజీలు: 16+16/12+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 16 +16/12+8 Pages NIPUNA supplement

• శిగమూగిన సిరిసిల్ల



కేటీఆర్ నియోజకవర్గం సిరిసిల్లలో మంగళవారం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాదసభకు పోటెత్తిన జనసందోహం

• కేటీఆర్.. సిరిసిల్ల అదృష్టం



మంగళవారం సిద్దిపేట ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ విజయ ధ్వానం.. కేటీఆర్ రణన్నినాదం

# జనమే జనం..

## సిరిసిల్ల మన కండ్లముందే మరో సోలాపూర్ కావాలె

- 24 గంటల నాణ్యమైన విద్యుత్తే బీఆర్ఎస్ విధానం
- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడుపులో ఉన్నది కక్కేశాడు
- సాగుకు 3 గంటల కరెంట్ చాలనేది కాంగ్రెస్ నినాదం
- వేటు కోసం గొడ్డలి పట్టుకుని కాంగ్రెస్ రెడీగా ఉన్నది
- ధరణిని రద్దుచేసి పల్లెల్లో విధ్వంసం సృష్టిస్తుందట
- నేతన్నల కన్నీటిని తుడిచేందుకే బతుకమ్మ చీరలు
- ఆ చీరలను కాలుస్తారా..? ఎందుకంత దుర్మార్గం?
- ఆపద మొక్కుల వారి పట్ల అప్రమత్తంగా ఉండండి
- సిరిసిల్ల ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

సిరిసిల్ల శిగమూగింది. ఆరు గ్యారెంటీలను కాదు.. సారు గ్యారెంటీలనే నమ్ముతామని తేట తెల్లం చేసింది. సిరిసిల్లలో మంగళవారం జరిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చిన జనాన్ని చూస్తే.. మరోసారి కారుదే సర్కారు అని ఖరారు కావాల్సిందే. కండ్లముందటి జనగంగను చూసి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భావోద్వేగానికి లోనయ్యారు. మానేరుతో, చుట్టుపక్కల పల్లెలతో అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. నేతన్నల ఆత్మహత్యల సంక్షుభిత రోజుల్ని తలుచుకున్నారు. తొమ్మిదిన్నరేండ్ల పాలనలో సజీవ జలధారగా మారిన మానేరును, సిరులఖిల్లాగా మారిన సిరిసిల్లను చూసి సంబురపడ్డారు.

హైదరాబాద్, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ): విపక్ష కాంగ్రెస్, బీజేపీతో తెలంగాణకు పెను ప్రమాదమని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అన్నారు. ఆ పార్టీలు చెప్పే కల్లబొల్లి మాటలతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎన్నికలు వచ్చాయి కాబట్టి విపక్ష పార్టీలు ఇప్పుడొచ్చి అనేక హామీలిస్తాయని, వాటిని నమ్మి మోసపోతే గోసపడుతామని హెచ్చరించారు. మూడేండ్లు మేధోమథనం నిర్వహించి రైతుల కష్టాలు తీర్చేందుకు తెచ్చిన ధరణిపై వేటు వేసేందుకు కాంగ్రెస్ పార్టీ గొడ్డలి పట్టుకొని సిద్ధంగా ఉన్నదని ఆరోపించారు. రాష్ట్రంలో హిందూ ముస్లింల మధ్య చిచ్చు పెట్టేందుకు బీజేపీ కాచుకు కూర్చున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. సిరిసిల్లలో మంగళవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో సీఎం కేసీఆర్ మాట్లాడారు. దేశంలో 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పునరుద్ఘాటించారు. వ్యవసాయానికి రోజుకు 3 గంటల కరెంటు చాలు అని కాంగ్రెస్ అంటున్నదని సీఎం కేసీఆర్ విమర్శించారు. 'సాగుకు 3 గంటల › 4వ పేజీలో

## తెలంగాణలో బీజేపీని ఓడిస్తాం: రాహుల్

- అధికారంలో లేని పార్టీని ఓడిస్తారట!
- రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లోనూ కాంగ్రెస్ ఓటమేనంటూ ఇటీవల వ్యాఖ్యలు › 9

## డిగ్గీరాజా బట్టలు చింపండి: కమల్‌నాథ్

- సొంత పార్టీ నాయకులకు సూచన
- మధ్యప్రదేశ్ కాంగ్రెస్‌లో పంచాయితీ
- వారికి వివేకం ఉండాలి: దిగ్విజయ్ › 9

## 5 గంటల కరెంటిస్తం.. పండుగ చేస్కోండి!

## కర్ణాటక స్కాంగ్రెస్ ఘనమైన ప్రకటన

- ఐదు నెలల పాలనలో కన్నడనాట కటిక చీకట్లను మిగిల్చిన హస్తం
- విద్యుత్తు కోతలతో జనం బెంబేలు
- సర్కారుకు వ్యతిరేకంగా రైతుల ధర్నా
- సర్వత్రా ఒత్తిడితో 5 గంటల కరెంటు ఇస్తామని సర్కార్ ఆర్భాటపు ప్రకటన
- తెలంగాణలో 24/7 కరెంటుతో పోల్చుతూ నవ్వుకొంటున్న జనం

ఏమండోయ్.. ఇది విన్నారా??

విద్యుత్తు కోతలపై కర్ణాటకలోని స్కాంగ్రెస్ సర్కారు ఘనమైన ప్రకటన చేసింది. ఈ నిర్ణయం తీసుకోవడానికి మూడ్రోజుల పాటు చర్చోపచర్చలు జరిపింది.కరెంటు అధికారులతో, ప్రభుత్వ పెద్దలతో మంతనాలు నిర్వహించింది. మరి అంత అద్భుతమైన ప్రకటన ఏంటంటే..వ్యవసాయానికి ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 5 గంటల కరెంటు. అదీ నిరంతరాయంగా సరఫరా చేస్తామంటూ ఆర్భాటంగా ప్రకటించింద్రు. ఈ ప్రకటన చూసి జనాలు నవ్వుకొంటున్నరు. తెలంగాణలోని కేసీఆర్ సర్కారు విద్యుత్తు విధానంతో పోల్చుతూ చురకలు అంటిస్తున్నరు. ఎందుకో తెలుసుకొందాం పదండి!!

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ): కర్ణాటకలో ఎడాపెడా విధిస్తున్న విద్యుత్తు కోతలతో సామాన్యులు, రైతులు అల్లాడిపోతున్నారు. ఐదు నెలలు గడువకముందే కన్నడ నేలను అంధకారంలోకి నెట్టేసిన అధికార కాంగ్రెస్‌పై నిప్పులు చెరుగుతున్నారు. కర్ణాటకలో విద్యుత్తు కోతలపై 'కన్నడనాట కటిక చీకట్లు' పేరుతో 'నమస్తే తెలంగాణ' సోమవారం ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. కోతలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతుండటంతో కాంగ్రెస్ సర్కారు ఎట్టకేలకు స్పందించింది. రాష్ట్రంలో నెలకొన్న విద్యుత్తు కోతలకు పరిష్కారాన్ని చూపడానికి గడిచిన మూడు రోజులుగా విద్యుత్తు మంత్రి కేజే జార్జ్ విద్యుత్తు › 9వ పేజీలో



› 13 అర్జున్ ఉత్తమం

18102023-DIS-03_Layout 1 10/18/2023 2:58 AM Page 2

మన రాష్ట్రం మన పత్రిక

# తెలంగాణ

NAMASTE TELANGANA

ఒక ముదిరాజ్ తల్లి నాకు పాలిచ్చి సాదింది

“ సిద్దిపేట గడ్డ నన్ను సాదింది. పెద్దగజేసింది. చదువుజెప్పింది. నాకు రాజకీయ జన్మనిచ్చింది. తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యేంత ఎత్తుకు నన్ను పెంచిన గడ్డ సిద్దిపేట. చింతమడకలో ఉన్నప్పుడు.. పసికూనగా అమ్మ చనుబాలు తాగే సమయంలో నా కన్నతల్లికి ఆరోగ్యం దెబ్బతిన్నది. మా ఊర్లోని ఒక ముదిరాజ్ తల్లి నాకు చనుబాలిచ్చి సాదింది. అంతటి అనుబంధం నాకు సిద్దిపేట గడ్డతోటి ఉంది. - సీఎం కేసీఆర్

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline






హరీశ్‌రావు నియోజకవర్గం సిద్దిపేటలో మంగళవారం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాదసభకు ప్రవాహంలా హాజరైన జనవాహిని

# గులాబీ వనం

## సిద్దిపేట ఓ ఎమోషన్.. ఏమిచ్చినా రుణం తీర్చుకోలేను

- తెలంగాణ ఉద్యమానికి పునాది వేసింది సిద్దిపేట
- అనేక పథకాల రూపకల్పనకు ఇక్కడి నుంచే స్ఫూర్తి
- ఇక్కడి నీటికష్టాలే మిషన్‌భగీరథ పథకానికి పునాది
- దళితబంధు పథకానికీ ఇక్కడి అనుభవాలే ఆధారం
- సిద్దిపేటకు అందించిన ఆరడుగుల బుల్లెట్ హరీశ్
- నేనున్నా ఇక్కడ ఇంత అభివృద్ధి చేసేవాణ్ని కాదేమో
- హరీశ్ నా మాటను, నా గౌరవాన్ని నిలబెట్టిండు
- మరోసారి రికార్డు మెజార్టీతో హరీశ్‌ని గెలిపించాలె
- సిద్దిపేట ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

**సిద్దిపేట యుద్ధభేరి మోగించింది. సంక్షేమ‘కారు’డి వెంటే తానున్నానని రణగర్జన చేసింది. జనసముద్రాన్ని చూసి కేసీఆరే.. ‘నియోజకవర్గ ఊళ్లల్లో ఎవరైనా ఉన్నరా? మొత్తం ఇక్కడనే ఉన్నరా?’ అంటూ ఆశ్చర్యపోయారు. ‘రక్తం.. మాంసం.. బుద్ధి.. అన్నీ ఇచ్చి నన్ను కనీ పెంచిన సిద్దిపేట మాతృభూమికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా’ అంటూ భావోద్వేగానికి లోనై చెప్తున్నప్పుడు ఆయన కంఠం కృతజ్ఞతాజేగంట మోగించింది. ‘మా నవాబ్‌సాబ్, మా తోరణాల చంద్రారెడ్డి బావ’ అని కేసీఆర్ ఊర్లు, పేర్లు చెప్తూ ఇంటింటితో తన బంధాన్ని ప్రస్తావించడంతో సభా ప్రాంగణం పులకించిపోయింది.**

హైదరాబాద్, అక్టోబర్17 (నమస్తే తెలంగాణ): సిద్దిపేట వెతలే తెలంగాణ ఉద్యమానికి పునాది అని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. ‘చింతమడకలో ఉన్నప్పుడు.. నా కన్నతల్లికి ఆరోగ్యం దెబ్బతింటే.. మా ఊర్లోని ఒక ముదిరాజు తల్లి కూడా నాకు చనుబాలిచ్చి సాదింది. అంతటి అనుబంధం ఈ సిద్దిపేట గడ్డతోటి ఉంది’ అని భావోద్వేగానికి గురయ్యారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో సిద్దిపేటలో మంగళవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరై, ప్రసంగించారు. సిద్దిపేటతో తనకున్న అనుబంధాన్ని, గత అనుభవాలను స్మరించుకొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అనేక కార్యక్రమాలకు సిద్దిపేటలో ఎదురైన అనుభవాలే ప్రేరణ అని వివరించారు. హరీశ్‌రావును మరోసారి భారీ మెజార్టీతో గెలిపించి గత రికార్డులను తిరగరాయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ‘నియోజకవర్గంలో ప్రజలెవరైనా ఉన్నారా.. అంతా ఇక్కడే ఉన్నారా? అన్నంతగా › 5వ పేజీలో

• హరీశ్.. ఆరడుగుల బుల్లెట్టు




మంగళవారం సిద్దిపేట ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ విజయ సంకేతం.. హరీశ్‌రావు అభివాదం



మంగళవారం ఢిల్లీలో జరిగిన జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ముర్ము నుంచి జాతీయ ఉత్తమ నటుడి పురస్కారాన్ని అందుకుంటున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్

# భాగ్యలక్ష్మి.. రేవంత్‌కు ముడుపులు నిజం

## అమ్మవారి ముందు రెబెల్స్ ప్రమాణం

- టికెట్లు ఇస్తానని ఒక్కొక్కరి నుంచి 10 కోట్లు, 5 ఎకరాలు తీసుకున్నడు
- అమ్మవారి ఎదుట కాంగ్రెస్ ఉప్పల్, బహదూర్‌పురా నేతల ప్రమాణం
- నిజం లేకుంటే రేవంత్ 24 గంటల్లో భాగ్యలక్ష్మి అమ్మవారి ఎదుట ప్రమాణం చేయాలని సవాల్
- చేవెళ్ల, గోషామహల్‌లోనూ అసమ్మతి

**కాంగ్రెస్‌లో అసమ్మతి జ్వాల ఇప్పట్లో ఆరేలా కనిపించడం లేదు. టికెట్ల లొల్లి రోజురోజుకూ ముదురుతున్నది. మొదటి జాబితాకే అసమ్మతి వాదులు రోడ్లపైకి వచ్చారు. ‘రేవంత్ హఠావో.. పీసీసీ బచావో’ అంటూ నినదిస్తున్నారు. టికెట్ల కేటాయింపుల్లో ముడుపులు ముట్టలేదని చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి సాక్షిగా ప్రమాణం చేయాలని రెబల్స్ రేవంత్‌కు సవాల్ విసిరారు. మంగళవారం భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రమాణం చేసిన ఉప్పల్, బహదూర్‌పురా కాంగ్రెస్ నేతలు రాగిడి లక్ష్మారెడ్డి, ఖలీల్‌బాబా.. రేవంత్ కూడా తన నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.**

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్‌లో టికెట్ల లొల్లి రోజురోజుకు ముదురుతున్నది. రేవంత్‌పై అసంతృప్తి పరులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. రేవంత్ హఠావో.. పీసీసీ బచావో అంటూ నినాదాలు చేస్తున్నారు. టికెట్ల కేటాయింపుల్లో అక్రమాలు లేవంటూ చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి సాక్షిగా ప్రమాణం చేయాలని టికెట్లు దక్కనివారు రేవంత్‌కు సవాల్ విసిరారు. మంగళవారం ఉప్పల్, బహదూర్‌పుర నుంచి కాంగ్రెస్ టికెట్లు ఆశించిన అభ్యర్థులు రాగిడి లక్ష్మారెడ్డి, ఖలీల్‌బాబా తమ క్యాడర్‌తో కలిసి వచ్చి భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజాలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. కాంగ్రెస్ టికెట్ కేటాయించేందుకు ఒక్కో › 2వ పేజీలో

## సీఎం పదవి నన్ను కోరుకుంటున్నది: జానా

- హఠాత్తుగా పదవి వస్తే కాదనను
- నా కొడుకు రాజీనామా చేస్తాడు
- ఆర్నెల్లలో నేను ఎమ్మెల్యే అవుతా

› 2

## వలస వచ్చిన వారికంటే మేము హీనమయ్యామా!

- కాంగ్రెస్ సీనియర్ల ఆక్రోశం
- షబ్బీర్, పొన్నం, కొండా ఆగ్రహం
- యాష్కీ ఇంట్లో సమావేశం

› 2